జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి. ఫోన్ : 7780470374

TELTEL/2022/83842

PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

శుక్రవారం 03, ఏప్రిల్ 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :200 | పేజీలు :4 | వెల. 3/-



- ఈ పర్సంటేజ్ లు ఇవ్వలేమంటున్న చిన్న కాంట్రాక్టర్ లు
- బిల్లుల కోసం కాంట్రాక్టర్ ల ఎదురుచూపులు?
- కాసులకు కక్కుర్తి పడుతున్న కొంతమంది సర్పంచ్ లు
- 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ కి గురి..
- చిన్న కాంట్రాక్టర్ లకు రావాల్సిన బిల్లులపై పాలకవర్గాల ఒత్తిడి
- స్పెషల్ ఆఫీసర్స్ పాలనలో చిన్న చిన్న పనులు చేసిన గుత్తేదారులు
- పాలకవర్గాలు కొలువుదీరడంతో పర్సంటేజ్ లు అడుగుతున్న నేతలు
- తమ పర్సంటేజ్ ఇస్తేనే బిల్లులు విడుదల అంటూ హుకుం
- చిన్నపాటి పనుల్లో ఏం పర్సంటేజ్ లు అంటూ కాంట్రాక్టర్ల ఆవేదన

2

# సర్పంచ్ ల చెక్ పవర్ రద్దయ్యేనా..?

## ఆరు నెలల పాటు సస్పెండ్ కు రంగం సిద్ధమా?

పల్లెల్లో ప్రజాస్వామ్యం పరిడవిల్లాల్సిన వేళ.. నూతన పాలకవర్గాల రాకతో అభివృద్ధి పనులకు గ్రహణం పట్టింది. గ్రామ పంచాయతీల్లో 'చెక్ పవర్' అస్త్రంగా మారి కాంట్రాక్టర్ల పాలిట యమపాశమవుతోంది. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లను, ప్రస్తుతం పదవిలోకి వచ్చిన నూతన సర్పంచులు నిలువునా ముంచేస్తున్నారు. కేంద్రం నుంచి నిధులు విడుదలైనప్పటికీ.. "మా వాటా మాకు ముట్టాల్సిందే" అంటూ కొందరు ప్రజా ప్రతినిధులు పట్టుబడుతుండటంతో కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో పడిపోయాయి. సర్పంచ్ పతుల పెత్తనం, అక్రమ డిమాండ్ల మధ్య నలిగిపోతున్న కాంట్రాక్టర్లు.. "పనులు చేయడం మా తప్పా?" అంటూ రాష్ట్ర ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ వ్యవహారం ముదురుతుండటంతో, మొండికేస్తున్న సర్పంచుల 'చెక్ పవర్' రద్దు చేసేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది.

— హైదరాబాద్ స్టేట్ బ్యూరో, ప్రభాత గమనం

---

- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్
- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

: ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

- గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి గ్రామసభ బలమైన వేదిక

: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...

3

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

# ఘనంగా గ్రామసభలు



# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- గ్రామ సభలతో సమస్యలకు పరిష్కారం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

3



# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- మన గ్రామం మనదే బాధ్యత
- జిల్లా ఎస్పీ శబరీష్

వివరాలు 4వ పేజీలో..



శుక్రవారం
03.04.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక




- ఈ పర్సంటేజ్ లు ఇవ్వలేమంటున్న చిన్న కాంట్రాక్టర్ లు
- బిల్లుల కోసం కాంట్రాక్టర్ ల ఎదురుచూపులు?
- కాసులకు కక్కుర్తి పడుతున్న కొంతమంది సర్పంచ్ లు
- 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ కి గురి..
- చిన్న కాంట్రాక్టర్ లకు రావాల్సిన బిల్లులపై పాలకవర్గాల ఒత్తిడి
- స్పెషల్ ఆఫీసర్స్ పాలనలో చిన్న చిన్న పనులు చేసిన గుత్తేదారులు
- పాలకవర్గాలు కొలువుదీరడంతో పర్సంటేజ్ లు అడుగుతున్న నేతలు
- తమ పర్సంటేజ్ ఇస్తేనే బిల్లులు విడుదల అంటూ హుకుం
- చిన్నపాటి పనుల్లో ఏం పర్సంటేజ్ లు అంటూ కాంట్రాక్టర్ల ఆవేదన

# సర్పంచ్ ల చెక్ పవర్ రద్దయ్యేనా..?

## ఆరు నెలల పాటు సస్పెండ్ కు రంగం సిద్ధమా?

### కమీషన్ల కోసం సర్పంచ్ ల కక్కుర్తి

**కొన్నిచోట్ల సర్పంచ్ లు, నూతన పాలకవర్గాలు సంబంధిత కాంట్రాక్టర్ ల నుంచి కమీషన్ ల కోసం కక్కుర్తి పడుతున్నారు. ఇంకొన్ని పంచాయతీల్లో కార్యదర్శులే పెట్టుబడులు పెట్టి పనులు చేయించినా.. వారి నుంచి కూడా పర్సంటేజ్ లు ఆశించడం విస్మయానికి గురిచేస్తోంది. స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కనీసం మెయింటెనెన్స్ కోసం కూడా ప్రభుత్వాల నుంచి గ్రాంట్స్ రాలేదు. అలాంటి సందర్భంలో కార్యదర్శులే పంచాయతీల్లో సొంత నిధులు పెట్టి మెయింటెనెన్స్ చేశారు. వారిని కూడా ఏమాత్రం కొత్త పాలకవర్గాలు అర్థం చేసుకోవడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.**

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో(ప్రభాత గమనం):**

గ్రామాల్లో నూతన పాలకవర్గాలతో కాంట్రాక్టర్లకు ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. పాలకవర్గాలు లేని సమయంలో స్పెషల్ ఆఫీసర్ పాలనలో చిన్న చిన్న పనులు చేపట్టిన కాంట్రాక్టర్లను నూతన పాలకవర్గాలు తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో ఇదే తంతూ కొనసాగుతోంది. ఇటీవల గ్రామాలకు కేంద్ర ఆర్థిక సంఘం గ్రాంట్స్ రిలీజ్ కావడంతో.. నూతన పాలకవర్గాలకు చెందిన కొంతమంది సర్పంచ్‌లు కాసులకు కక్కుర్తి పడుతున్నారు.

### పెండింగ్ గ్రాంట్స్ విడుదల చేసిన కేంద్రం

స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన కొద్దిరోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ఉన్నటువంటి గ్రాంట్స్‌ని ఆయా గ్రామ పంచాయతీలకు విడుదల చేసింది. చిన్న చిన్న గ్రామపంచాయతీలకు సైతం సుమారు 20లక్షల పైచిలుకు నిధులు విడుదలయ్యాయి. అవి ఆర్థిక సంవత్సరాన్ని గుర్తుచేస్తూనే రిలీజ్ చేసింది. ఈ నిధుల పంపకాలపై కొన్ని గ్రామ పంచాయతీల్లో వివాదం చెలరేగుతోంది. కొత్తగా ఏర్పడిన పాలకవర్గాలకే ఈ నిధులు వచ్చాయని కొత్త సర్పంచ్‌లు అంటుండగా, అవి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో చేపట్టిన పనులకు వచ్చిన నిధులంటూ ఆయా పంచాయతీల కార్యదర్శులు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఎంతకూ కొత్త పాలకవర్గాలు వినడం లేదు. దీంతో ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

### బిల్లులు రాక కాంట్రాక్టర్ల ఆందోళన

ఉపాధి హామీ పథకం, 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ అయినప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల కాక ఆలస్యం అవుతోంది. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంబీ రికార్డులు, బిల్లులు పూర్తయి చెల్లింపుల కోసం సిద్ధంగా ఉన్నప్పటికీ, నిధుల విడుదలలో జాప్యం నెలకొంది. సాధారణంగా ఈ నిధులను సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి జాయింట్ చెక్ పవర్ ద్వారా విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే పలు గ్రామాల్లో సర్పంచులు బిల్లులు చెల్లించడంలో ఆసక్తి చూపడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కొందరు సర్పంచులు కాంట్రాక్టర్ల నుంచి పర్సంటేజీలు ఆశిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సర్పంచులు ఉన్న గ్రామాల్లో వారి భర్తలు పెత్తనం చేస్తూ కాంట్రాక్టర్లను వేధిస్తున్నట్లు చిన్న కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

### రెండేళ్లుగా బిల్లులు లేవ్

ఇప్పటికే రెండు సంవత్సరాల క్రితం పూర్తి చేసిన పనులకు ఇప్పటి వరకు చెల్లింపులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడులపై వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం కష్టమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేసిన సర్పంచులపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు వినికిడి. అవసరమైతే చెక్ పవర్ రద్దు చేయడం, ఆరు నెలలపాటు సస్పెన్షన్ విధించడం వంటి చర్యలు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు జోక్యం చేసుకుని తమకు సర్పంచ్‌ల బెడద లేకుండా బిల్లులు విడుదల చేయాలని కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేస్తున్నారు...

---

# ప్రజల భాగస్వామ్యంతోనే పెనుగొండ అభివృద్ధి

### - గ్రామ సభలో సర్పంచ్ లక్ష్మీ కొమురయ్య

కేసముద్రం ఏప్రిల్ 2(ప్రభాత గమనం):
ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెనుగొండ గ్రామంలో సర్పంచ్ లక్ష్మీ కొమురయ్య అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ మహిళా సంఘాల లీడర్లు, యువజనులు, పౌరులు గ్రామ సభకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా.. పెనుగొండ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ లక్ష్మీ కొమురయ్య తెలిపారు. పాలకవర్గం సహకారంతో ప్రజల సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. మౌళిక వసతుల కల్పనలో ఎక్కడా లోటుపాటు లేకుండా చూస్తామన్నారు. గ్రామంలో పేదలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, వాటి నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఏవైనా బిల్లుల విడుదలలో సమస్యలు తలెత్తితే పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామసభలో పాల్గొన్న పలువురు లబ్దిదారులు.. తమకు సమయానికి ఇందిరమ్మ ఇంటి బిల్లులు పడుతున్నట్టు సభలో తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా.. 8లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలకు చుట్టు ప్రహారిగోడ నిర్మాణ పనులు చేపట్టాం అన్నారు. సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. సనాతన లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం గురించి దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకెళ్లాలని మినిట్స్ బుక్ లో నమోదు చేశాం అన్నారు. అధికారులు ఎవరు ఇబ్బందులు పెట్టినా, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించినా తన దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ సూచించారు. ప్రజల సమస్యల పట్ల అందరూ బాధ్యతగా పని చేయాలని అధికారులకు, మహిళా సంఘాల లీడర్లకు సూచించారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యమైన పౌరులకు, ప్రజలకు అధికారులకు సర్పంచ్ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఇలానే భాగస్వామ్యం కావాలని సర్పంచ్ కోరారు.



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

# పల్లెల్లో ఘనంగా గ్రామసభలు

- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్
- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

**:ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

- గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి గ్రామసభ బలమైన వేదిక

**:జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**



ప్రజాపాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా గురువారం దంతాలపల్లి మండల కేంద్రం, పెద్ద ముప్పారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవర ణంలో నిర్వహించిన గ్రామసభకు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మున్సిపల్ కార్యాలయం, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, మరిపెడ మండల కేంద్రాలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించి గ్రామసభను ప్రారంభించారు.అనంతరం ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ఎంపీడీవో వినిపించగా, గ్రామ పంచాయతీ పూర్తి సమగ్ర నివేదికను పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అన్ని విభాగాల సిబ్బంది వారి వారి శాఖల ప్రగతి నివేదిక సభలో వివరించారు.

ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అభిప్రాయాలు, సూచనలు, సలహాలు వెల్లడించారు.జిల్లాలోనీ (18) మండలాలు, (5) మున్సిపాలిటీలు (98) వార్డుల ప్రత్యేక అధికారులు, (482), గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో కలిసి ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు అభివృద్ధి పథకాల వీడియో సందేశం ద్వారా, క్షేత్రస్థాయిలో సమగ్ర నివేదికలు చదివి వినిపించి గ్రామసభలను నిర్వహించారు. ఇనుగుర్తి మండల కేంద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరయ్యారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంట ర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రతి సమస్య పరిష్కారానికి బలమైన వేదిక గ్రామసభ అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, వైస్ చైర్మన్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- గ్రామ సభలతో సమస్యలకు పరిష్కారం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ బ్యూరో ఏప్రిల్ 2 (ప్రభాత గమనం): సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందని తెలిపారు. సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ బాపిపాక సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు పథకాల వివరాలను గ్రామస్తులకు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు.

**గ్రామాభివృద్ధికి గ్రామసభలే వేదిక**

గ్రామసభలు గ్రామాభివృద్ధికి కీలకమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే చర్చించి పరిష్కరించేందుకు ఇవి వేదికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి గ్రామస్తుడు గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. గవిచర్ల గ్రామానికి ఇప్పటికే రూ.25 కోట్లకు పైగా లబ్ధి అందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజకుమార్, మండల స్థాయి అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పినిరెడ్డిగూడెంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలి

**సీపీఎం నాయకుల డిమాండ్**

గార్ల ఏప్రిల్ 2(ప్రభాత గమనం): మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం పంచాయతీలో నూతన రేషన్ షాపును తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఎం మండల, గ్రామ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన' గ్రామసభలో సర్పంచ్ కేలోత్ వీరన్న, అధికారులు జి. లలిత, రాజ్యలక్ష్మిలకు సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాయకులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలి. పోచారం క్రాస్ రోడ్డు నుండి గ్రామం వరకు విద్యుత్ స్తంభాలు వేసి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, గ్రామ శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, నాయకులు ఎం. కొండయ్య, డి. రమేష్‌తో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బి. లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ బి. కొండల్ రావు, మంగీలాల్, సాయిలు, దుర్గయ్య పాల్గొన్నారు.




# గర్భిణులకు మెరుగైన సేవలు

మహబూబాబాద్ ఏప్రిల్ 2(ప్రభాత గమనం): గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను గైనకాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్ రాధిక, డాక్టర్ శశి జ్యోత్స్న తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ..గర్భిణులు ఆసుపత్రిలోకి వచ్చిన వెంటనే అవసరమైన సూచనలు, పరీక్షలు, వైద్య సేవలపై పూర్తి సమాచారం అందించడమే ఈ హెల్ప్ డెస్క్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. హెల్ప్ డెస్క్ నెంబర్ 7993154429. ఈ నంబర్ 24 గంటలు గర్భిణీలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ప్రత్యేకంగా 102 అంబులెన్స్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం, తల్లి–శిశు సంక్షేమ కార్యక్రమాలపై మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రిలో తిరగాల్సిన అవసరం లేకుండా సులభంగా సేవలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఆర్యంఓలు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సంజయ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు కేవీ రాజు ఏ.పురుషోత్తం, లోక్య, శ్రీనివాస్, స్వామి హెచ్ఈఓ. లు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- మన గ్రామం మనదే బాధ్యత
- జిల్లా ఎస్పీ శబరీష్

కేసముద్రం ఏప్రిల్ 2(ప్రభాత గమనం):
వాహనం నడిపే ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని,మన గ్రామం మనదే బాధ్యత అని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటగిరి గ్రామంలో హెల్మెట్ ధరించాలని కేసముద్రం పోలిసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శబరీష్ హాజరై, హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలామంది వాహనదారులు ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరనిస్తున్నారని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాలలో తలకు తీవ్ర గాయాల పాలై గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు పోతున్నాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి,సెకండ్ ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి వీధికి సీసీ రోడ్డు నిర్మిస్తాం.

### పెనుగొండ సర్పంచ్ కంకల లక్ష్మీ కొమురయ్య

కేసముద్రం ఏప్రిల్ 2(ప్రభాత గమనం):
ప్రజాపాలనలో భాగంగా పెనుగొండ గ్రామంలో వీధి వీధిన సీసీ రోడ్లు వేయడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ లక్ష్మీ కొమురయ్య తెలిపారు. విజయం సాధించిన ఈ కొద్ది రోజుల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్టు చెప్పారు. తాజాగా.. కంకల చిన్న మల్లయ్య ఇంటి నుండి అమ్మ సమ్మక్క ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించనట్టు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగుల్, వార్డు సభ్యులు కౌటం నాగేశ్వరి ఉపేందర్, ముదిగిరి శ్రీను, గ్రామ పెద్దలు.. కాలె కట్టయ్య, రావుల చిన్న కొమురయ్య, కంకల వెంకన్న, మంగ కుమారస్వామి, యువజన నేతలు ముదిగిరి మధు తదితరులు పాల్గొన్నారు.





## గ్రామంలో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తా..

### నారాయణపురం సర్పంచ్ ధరావత్ యమున

కేసముద్రం ఏప్రిల్ 2 ( ప్రభాత గమనం): కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ధారావత్ యమునా మాట్లాడుతూ..గ్రామ లోని సమస్యలు పరిష్కరించడం కొరకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథ,కం గృహజ్యోతి, చేయూత పింఛన్లు, రైతు భీమా ,సన్నరకం వరి బోనస్, కళ్యాణలక్ష్మి, ఇందిరామహిళా శక్తి, కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు, వార్డు సభ్యులు తాడూరి కవిత, బానోతు నవీన, జాటోత్ వీరన్న, పొగులకొండ అశోక్, గుగులోత్ భాగుషా, పంచాయతీ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, ఏపీవోఎడ్ల యాకాంబ్రం, అంగన్వాడి టీచర్లు ఎడవెల్లి జ్యోతి గుగులోత్ సునీత, విఓఏ పందుల అనిత,మాజీ సర్పంచులు ఊకంటి సారంగ రెడ్డి, ఎలిమినేటి రవీందర్, ఉకంటి యాకుబ్ రెడ్డి, గ్రామ పెద్దలు మిరియాల నర్సింహారెడ్డి, ఎడవెల్లి వెంకట్ రెడ్డి, గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

## ఒక్క పూట బడులు మాటలవరకేనా ?

### టీపీటీఫ్ బాధ్యులు సునీల్ కుమార్



వరంగల్ ఏప్రిల్ 2 (ప్రభాత గమనం) ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక్క పూట బడులు కేవలం మాటలవరకే, నామ మాత్రమే తప్ప, ప్రైవేటు యాజమాన్యాలు ప్రభుత్వం ఇచ్చిన జీవోలను అమలుపరచడం లేదని తెలంగాణ ప్రైవేట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. కరికులం (వార్షిక ప్రణాళిక)ప్రకారం , వేసవి తాపం దృష్ట్యా ప్రభుత్వం ఒక్క పూట బడులు నిర్వహించాలి అని చెప్పినప్పటికీ, జిల్లాలో కొన్ని యాజమాన్యాలు, వీటిని పట్టించు కోకుండా అటు విద్యార్థులను, టీచర్లను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా సునిల్ కుమార్ మాట్లాడుతూ, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో చాల వరకు యాజమాన్యాలు ఒక్క పూట బడులు నిర్వహించకుండా, సెక్షన్ ల పేరుతో, పదవ తరగతి విద్యార్థులనే కాకుండా, వచ్చే సంవత్సరం విద్యార్థులను కూడా పాఠశాల లోనే ఉంచి , తరగతులు నిర్వహిస్తూ ,ఫీజుల కోసం తల్లిదండ్రులను పీడిస్తున్నారని, ఇంత చేస్తూ, టీచర్లకు 12 నెలల మాత్రం జీతం ఇవ్వకుండా, అడ్మిషన్ ల కోసం, ముందస్తు గా "టార్గెట్"లు పెట్టి, చేస్తేనే జీతం లేకుంటే లేదు అని అంటున్న, యాజమాన్యాలపై డీఈవోలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశం లో టి పి టి ఎఫ్ బాధ్యులు, రంజిత్, శివ, రాజు, శ్రవణ్ రెడ్డి, రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పుల్లూరులో ఘనంగా గ్రామసభ

గార్ల ఏప్రిల్ 2 (ప్రభాత గమనం) : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామసభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అజ్మీర బాబురావు అధ్యక్షత వహించారు. గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న సమస్యలు, భవిష్యత్తు అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. సభను ఉద్దేశించి సర్పంచ్ అజ్మీర బాబురావు మాట్లాడుతూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అతీతంగా పుల్లూరు గ్రామ అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, ప్రగతి ప్రణాళిక ద్వారా వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ దాడి..

వరంగల్ బ్యూరో ప్రభాత గమనం ఏప్రిల్ 2:
కాజీపేట పట్టణం 100 ఫీట్ల రోడ్డు ఉన్న హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేయడంతో సంచలనం నెలకొంది. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ రైటర్లు అంతా తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం మూసివేసి లోపల ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ ఆకస్మిక దాడి జరిగినట్లు సమాచారం. ఏసీబీ బృందం కార్యాలయంలోని డాక్యుమెంట్లు, రికార్డులు, లెక్కలు సమగ్రంగా పరిశీలిస్తోంది. ఇంకా ఏయే అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వస్తాయనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రస్తుతం కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఏసీబీ అధికారులు తనిఖీలు పూర్తి చేసి వివరాలు వెల్లడించనున్నారు.



printed, Published and Owened by PANDULA RAVICHANDER at H.NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABAD, TELANGANA, 506001. Editor. P. Ravichander★Email:www.prabhatagamanam.com ★ RNI NO TELTEL/2022/83842. cell: 7780470374